# విజయవాడ సిటీ ట్రాఫిక్ పోలీస్

## <u>పత్రిక ప్రకటన</u>

## టిప్పర్, లారీ యజమానులు మరియు యూనియన్ నాయకులకు రోడ్ బాధ్రతపై ట్రాఫిక్ పోలీసులు మరియు ట్రాన్స్పోర్ట్ అధికారుల అవగాహనా సద్దస్సు

ది.06.05.2017 ఉదయం 11.00 గంటలకు శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్., డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ వారు విజయవాడ సిటీలో ఉన్న టిప్పర్ అసోసియేషన్ నాయకులు మరియు టిప్పర్ మరియు లారీ యజమానులతో **రోడ్ ప్రమాదముల నివారణపై అవగాహనా సద్దస్సు** నిర్వహించినారు. ఈ సద్దస్సులో **100 మంది** టిప్పర్ అసోసియేషన్ నాయకులు మరియు టిప్పర్ యజమానులు పాల్గొన్నారు. ఈ సద్దస్సులో శ్రీ టి.వి. నాగరాజు, అడిషనల్ డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ మరియు రవాణ శాఖ అధికారులు శ్రీ మీరా ప్రసాద్, కృష్ణ జిల్లా డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమీషనర్, శ్రీ పురేంద్ర, విజయవాడ ఆర్.టి.ఒ. పాల్గొన్నారు.

ఈ అవగాహనా సద్దస్సులో శ్రీ కాంతి రానా టాటా, ఐ.పి.ఎస్., డిప్యూటీ కమీషనర్ అఫ్ పోలీస్, ట్రాఫిక్ వారు మాట్లాడుతూ విజయవాడ సిటీలో రోడ్ ప్రమాదములు పెరుగుతున్నాయని, ఈ సంవత్సరం జనవరి నుండి ఫెబ్రవరి వరకు విజయవాడ సిటీ పరిధిలో జరిగిన రోడ్ ప్రమాదములలో 111 మంది చనిపోగా, టిప్పర్ మరియు లారీల వలన 31 మంది చనిపోయారని మరియు 82 మంది గాయపడ్డారని అన్నారు. టిప్పర్ మరియు లారీలు పరిమితి మించిన వేగముతో ప్రయనించటమే ప్రమాదములకు కారణమని, రోడ్ ప్రమాదములలో యజమానులు భాధ్యులు అవుతారని అన్నారు. రోడ్ సేఫ్టీ నియమాలు పాటించకుండా ప్రమాదాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, 304 ఐ.పి.సి. పార్ట్ 2 క్రింద కేసులు నమోదు చేస్తామని 10 సంవత్సరములు జైలు శిక్ష విదించ బడుతుందని హెచ్చరించారు. యజమానులు బాధ్యత వహించి స్పీడ్ గవర్నర్లను ఏర్పాటుచేయాలని, అసోసియేషన్ తరుపున రోడ్ సేఫ్టీ పై నిర్ణయాలు తీసుకోవాలని, రోడ్ భద్రతలో బాగస్వాములు కావాలని సూచించారు. టిప్పర్ యజమానులు యూనియన్ లుగా ఏర్పడాలని, అన్ని యూనియన్ ల నుండి రోడ్ సేఫ్టీ కమిటీ ని ఏర్పాటుచేసుకోవాలని కోరినారు. మద్యం సేవించి వాహనము నడపటము చేయరాదని, సిటీ పర్మిట్ లేకుండా ప్రవేశించ కూడదని, విదిగా పర్మిట్ టైమింగ్ మరియు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని సూచించారు.

శ్రీ మీరా ప్రసాద్ మాట్లాడుతూ రోడ్ భద్రత పోలీస్ మరియు ట్రాన్స్పోర్ట్ డిపార్టుమెంటుల బాధ్యతని, డ్రైవర్ మరియు యజమానులకు అవగాహనా కల్పించుటకు సద్దస్సులు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ప్రతి వాహన యజమాని తన డ్రైవర్ విషయములో జాగర్తలు తీసుకోవాలని లైసెన్స్ మరియు గతములో ఉన్న కేసులను చెక్ చేసుకోని డ్రైవర్ గ నియమించుకోవాలని సూచించారు. అనుమతికి మించి లోడింగ్ చేయరాదని, పరిమితిని మించిన వేగముతో వాహనము నడపరాదని అన్నారు. అక్టోబర్ 01, 2015 న జారి చేసిన ప్రభుత్వ నోటిస్ ప్రకారము ప్రతి లారీ మరియు టిప్పర్ స్పీడ్ గవర్నెన్స్ లను ఏర్పాటుచేయాలని, 80 కి.మి. మించి ప్రయాణము చేయకుండ ఏర్పాట్లు చేసుకోవాలని, లేకుంటే ఫిట్నెస్ జారి చేయబడదు అన్నారు. ట్రాఫిక్ పోలీస్ మరియు ట్రాన్స్పోర్ట్ డిపార్టుమెంటు లు కలిసి ప్రత్యేక తనిఖి బృందాలను ఏర్పటుచేసామని, సెల్

ఫోన్ డ్రైవింగ్, మద్యం సేవించి వాహనము నడపటము, వ్యతిరేఖ దిశలో ప్రయాణము మరియు లైసెన్స్ లేకుండా వాహనము నడపటము వంటి అతిక్రమాలలో ఎవరైనా పట్టుబడితే 06 నెలల వరకు వారి లైసెన్స్ సస్పెండ్ చేస్తామని హెచ్చరించినారు. లైసెన్స్ లేకుండా వాహనము నడపతము పై కోర్టులో ప్రవేసపెట్టి విచారిస్తామని అన్నారు. విదిగా రోడ్ నియమాలు పాటించాలని, రేడియం రేఫ్లేక్టర్ లను ఏర్పాటు చేసుకోవాలని, లోడ్ వాహనములు టార్పల్ కట్టాలని, పాసింజేర్ లను ఎక్కించుకోకుందని అన్నారు.

ఈ సద్దస్సులో శ్రీ డి. శ్రావణ్ కుమార్, ఎ.సి.పి, ట్రాఫిక్ డివిజన్-2, శ్రీ మురళి కృష్ణ, ఎ.సి.పి, ట్రాఫిక్ డివిజన్-3, శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, ఎ.సి.పి, ట్రాఫిక్ డివిజన్-1 మరియు లారీ మరియు టిప్పర్ యూనియన్ నాయకులూ పాల్గోన్నారు.

@@@